



ఎఫ్ఐఆర్ నమోదుపై హర్షం

ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేషన్ ఫోర్జరీ స్కామ్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సంతోషకరమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కాకు మురళి అన్నారు. శనివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు కేవలం కేసు రిజిస్టర్ చేయడంతో విచారణ పూర్తి అయినట్టు కాదన్నారు. ఈ అవినీతి కుంభకోణం లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అయన తెలిపారు. కేవలం ఉద్యోగులను మాత్రమే బాధ్యులుగా చేయకుండా, ఈ స్కామ్ లో గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వైసిపి కార్పొరేటర్లు ,ముఖ్య నేతల పాత్ర ఏంటో తేల్చాలని అయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న కాకు మురళి

ఫోర్జరీ కేసులో వైసిపి నేతలకు వణుకు..!

- ఏడుగురిపై కేసులు నమోదు
- అరెస్టుకు రంగం సిద్ధం
- టౌన్ 'ప్లానింగ్' అధికారుల కీలకపాత్ర
- వైసిపి కార్పొరేటర్లకు ఉచ్చు

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకం ఫోర్జరీ కేసు కొలిక్కి వచ్చింది. ఇప్పటి వరకు ఇదిగో అదిగో అంటూ పొడిగించిన పోలీసులు శనివారం రాత్రి ఏడుగురిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేశారు. పూర్వపు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ నగర పోలీసులు కేసు నమోదు చేశారు. ఏడుగురు వ్యక్తుల అరెస్టు కోసం పోలీసులు రంగంలోకి దిగారు. రొట్టెల పండుగ ముగిసిన వెంటనే అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఏడుగురు వ్యక్తులు కమిషనర్ సంతకం ఫోర్జరీ చేయడానికి ఏడుగురు వైసిపి కార్పొరేటర్ల ఒత్తిడి, తాయిలాలు, కీలకంగా చెబుతున్నారు. అరెస్ట్ చేసిన వెంటనే వారు ఇచ్చే సమాచారం మేరకు మరికొన్ని పేర్లు చేయనున్నారు. ఇందులో ఏడుగురు వైసిపి కార్పొరేటర్ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నెల్లూరు కార్పొరేషన్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారంలో సుమారు రూ 15 కోట్ల మేరకు చేతులు మారినట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి -నెల్లూరుప్రతినిధి

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకం ఫోర్జరీ కేసు కీలకదశకు చేరుకుంది. కమిషనర్ వికాస్ మర్మత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏడుగురు పై దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో సెక్షన్ 120బి, 420,467,468,471,34 ఐపిసి కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, ఎం. దేవేంద్ర, సచివాలయ సిబ్బంది పి.నాగేంద్ర, కె. కార్తిక్ ఉన్నారు. మేయర్ భర్త జయవర్ధన్, ఆయన సేహ్నితుడు జి. శివకృష్ణ, కార్పొరేషన్‌లో లైసెన్స్‌డ్, ప్రైవేటు ఇంజనీర్ దిలీఫ్‌కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. వీరిని అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమైంది. అందరూ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి పరారీలో ఉన్నారు. నాన్‌బెయిల్‌బుల్ కేసులు కావడంతో బెయిల్‌కు ఏం చేయాలనే విషయంపై తర్జన భర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో వైసిపి అగ్రనేత పోత్సహం ఉన్నట్లు ప్రచారం సాగుతొంది. 'పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నాలుగు రాళ్ల వెనుకేసుకొండి" అన్న ఒక్క మాటతో మార్టిగేజ్ వ్యవహారంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది. వైసిపిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఏడుగురు కార్పొరేటర్ల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో వీరంతా ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ముఖ్య అనుచరులుగా ఉండి, ఆయన పార్టీ మారడంతో ఆదాల ప్రభాకర్‌రెడ్డి వెంట నడిచారు. 2022 అక్టోబర్



నుంచి ప్రస్తుతం వరకు జరిగిన అవినీతి, అక్రమాలపై అధికారులు ఆరా తీశారు. ఇప్పటికే విజిలెన్స్ అధికారులు కీలకమైన ఆధారాలు స్వీకరించారు. సుమారు 300 మార్ట్‌గేజ్ ఫైల్స్ నడిచాయి. ఇందులో కమిషనర్ సంతకాలు న్నాయి. పొదలకూరు రోడ్డు, భక్తవత్సలనగర్, పత్తేఖాన్‌పేట, మాగుంటలేవుట్, పడారుపల్లి, చిల్డన్‌పార్కురోడ్డు, ప్రాంతాల్లో ఎక్కువ ఫైల్స్ నడిచినట్లు తెలుస్తోంది. మద్రాసు బస్టాండ్ సమీపంలోని రిజిస్టర్ కార్యాలయంలో 246, సౌన్‌హౌస్‌పేటలో 46, భుజబు జనెల్లూరులో 7 ఫైల్స్ చేశారని రికార్డులు చెబుతు న్నాయి. వైసిపికి చెందిన కార్పొరేటర్లు కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులపై ఒత్తిడి తీసుకోవడంతోపాటు, భారీగా నగదు లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. ఒక్కో భవన యజమాని నుంచి రూ 10 లక్షల నుంచి రూ 25 లక్షల వరకు తీసుకున్నట్లు సమాచారం. ఇప్పుడు నకిలీ వ్యవహారం బయటకు రావడంతో కొందరు భవన యజమానులు నగదు తమకు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు. తమ చేతికి వచ్చిన ఫైల్ ఒరిజనల్‌నా లేదా నకిలీనా అర్థం కావడం లేదని భవన యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు వైసిపి కార్పొరేటర్లకు కేసుల భయపడుతున్నారు. కొందరు టిడిపి నేతలతో రాయబేరాలు సాగిస్తున్నారు. కేసుల నుండి ఎలాగైనా బయటపడేలా చూడం డంటూ ప్రయత్నాలు చేస్తున్నారు. నెల్లూరు రూరల్ టిడిపినేతలు ఈ కేసులో ఎవ్వరినీ వదలమంటూ చెబుతున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

విజిలెన్స్ చేతిలో కీలక ఆధారాలు..?

కమిషనర్ సంతకం ఫోర్జరీ కేసులో విజిలెన్స్ అధికారులు కీలక ఆధారాలు స్వీకరించినట్లు తెలిసింది. తొలుత నెల్లూరు విజిలెన్స్ అధికారులు కొంత సమాచారం తీసుకోగా, అటు తరువాత ఒంగోలు అధికారి భావన హర్ష లోతుగా ధర్యాప్తు చేసినట్లు తెలిసింది. తొలుత జిల్లా పోలీసులు తమకేమీ సంబంధం లేదని తప్పించుకున్నా అటు తర్వాత విజిలెన్స్ విచారణ ముగిశాక రంగంలోకి దిగింది. ఇందులో ప్రధానంగా నెల్లూరు రూరల్ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆయన అనుచరులు తప్పుచేసిన వారికి శిక్ష పడాలంటూ కమిషనర్, ఎస్‌పి, కలెక్టర్లును కలిసి ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై టిడిపి నేతలు అధికారులపై ఒత్తిడి తీసుక ురావడంతో కేసు కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది. కారొ ్పరేషన్‌లో కొందరి అధికారుల పాత్ర చర్చనీ యాంశమైయింంది. ప్రవీణ్‌కుమార్, దేవేంద్ర, దిలీఫ్ కుమార్‌ను విచారిస్తే మరికొంత మంది అధికారుల పాత్ర బయటకొస్తుందని చెబుతున్నారు. వైసిపి నేతల పాత్ర విషయంలోనూ వీరే కీలకం కానున్నారు. ప్రస్తుతం ఫోర్జరీ కేసు కార్పొరేషన్ అధికారులు, వైసిపి కార్పొరేటర్ల మెడగకు చుట్టుకుంది. నగదు రికవరీ చేయిస్తారా ? భవన యజమాను సర్టిఫికేట్లు పరిశీలించి ఒరిజనల్ ఇస్తారా ? ఒక వేళ నకిలీ పత్రాలైతే వాళ్ల పరిస్థితి ఏమిటి అంతా అయోమయంగా ఉంది. ఏం జరుగుతుందో చూడాలి..

నేడు రొట్టెల పండుగ ముగింపు

- భారీగా తరలివచ్చిన భక్తులు
- దర్గా తాళాలు పగులగొట్టారు..
- విఐపిలు రాకుండానే సాగింది..

రొట్టెల పండుగ నేడు చివరి రోజు. శనివారం జిల్లాతోపాటు, ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. వర్షం కారణంగా కొంత జనం తగ్గినా పండుగ ముగుస్తుండడంతో స్థానికులు, జిల్లా వాసులు ఎక్కువ మంది కనిపించారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూపర్ 6 పథకాలు లవిజయవంతం కావాలటంటూ భారీ రొట్టెను పట్టుకున్నారు. దర్గా తళాలు ఎక్కడో పడిపోవడంతో నిర్వాహకులు తాళాలు పగులగొట్టారు.. దీంతో కొద్ది సేపు అక్కడ ఉత్కంఠ నెలకుంది. కలెక్టర్ దర్గా ప్రాంతంలో పర్యటించి పరిస్థితి సమీక్షించారు. నేడు చివరి రోజు కావడంతో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఉచితంగా భోజనం ఏర్పాట్లు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

బారా షాహీద్‌రొట్టెల పండుగ చివరి దశకు చేరుకుంది. శనివారం జిల్లాతోపాటు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వర్షం రాకపోవడంతో కాస్త జనం తాకిడి పెరిగింది. భక్తులు తమకు కావాల్సిన రొట్టెల కోసం క్యూ కట్టారు. గంటల తరబడి ఉండి తమకు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఒ అనంద్

అవసరమైన రొట్టెను పొందారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వినూత్నంగా రొట్టెను పట్టుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్ 6 పథకాలు విజయవంతం కావాలని ఆయన రొట్టె తీసుకున్నారు. ఈ ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అపార పరిపాలనానుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సూపర్ 6 పథకాలు విజయవంతంగా అమలవుతాయన్నారు. రొట్టెల పండుగను పురస్కరించుకుని వర్చువల్ గా హాజరై బారా షహీద్ దర్గా ప్రార్థనా మందిరానికి రూ. 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రికున్న దార్శనికత, అనుభవంతో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివద్ధి పథంలో పట్టాలెక్కిస్తారని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుతూ సూపర్ 6 పథకాలు విజయవంతం కావాలని కోర ుకుంటూ ఆరు భారీ రొట్టెలను పట్టుకున్నట్లు తెలిపారు. బారా షహీద్ రొట్టెల పండుగపై తనకు సంపూర్ణ విశ్వాసముందన్నారు. గత ఏడాది చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ రొట్టె పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పథకాలు విజయవంతమవ్వాలని ఆశిస్తూ రొట్టెలు పట్టుకున్నామన్నారు. జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో ఖచ్చితంగా ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. కలెక్టర్ ఒ. అరవింద్, ఎస్పి కృష్ణాకాంత్ పండుగ ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులతో మాట ్లాడారు. చివరి రోజు కావడంతో భక్తులకు మరన్నీ ఏర్పాట్లు చేయడానికి అదికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నాయ కులు మధన్‌కుమార్‌రెడ్డి, చక్రి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



భారీగా హాజరైన భక్తులు



భారీ రొట్టె పట్టుకుంటున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

సైకిల్ వీడర్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. జి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కషి విజ్ఞాన కేంద్రాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక పథకం కింద అర్హత కల్గిన మహిళా రైతులకు వివిధ పంటలలో శ్రమ తగ్గించుకొని కలుపు తీసుకోవడానికి సైకిల్ వీడర్లను, టార్పాలిన్ పట్టలను వచ్చి వాటి వినియోగంపై విధాన ప్రదర్శనను శనివారం చేపట్టారు. వారు పండించే మిరప, పోగాకు పంటలలో నారు పెంపకం ,కూరగాయల పెంపకం, స్వయం ఉపాధి మార్గాలపై శిక్షణ నిర్వహించారు. రైతుమహిళలుకెవికె ద్వారా సలహాలు, సూచనలు పొంది మంచి దిగుబడులు, అధిక నికర ఆధాయం సాధించాలని తెలిపారు. శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ .జ్యోతి, డాక్టర్ శ్రీరంగ, మాయాంక్, వివేక్ పాల్గొన్నారు.



సైకిల్ వీడర్లను మహిళలకి పంపిణి చేస్తున్న దృశ్యం

పంటల సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మండలంలోని కోవూరులోని గ్రామ సచివాలయంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పంట సాగు చేసే కౌలు రైతులకు, యజమానులకు సాగు ధ్రువీకరణ పత్రాలు (సిసిఆర్సి – క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డ్స్) పై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాము మాట్లాడుతూ పంట సాగు చేసే ప్రతి రైతు ఖచ్చితంగా గ్రామ రెవెన్యూ అధికారినీ, గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించి యజమాని పట్టాదారు పాసు పుస్తకం, ఇద్దరివీ ఆధార్ కార్డులు, కౌలు రైతు ఫోటో తో దరఖాస్తు చేసుకొని సాగు ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు అని తెలిపారు.. గ్రామ వ్యవసాయ సహాయకులు కె. అభిశక్త్,గ్రామ రెవెన్యూ అధికారి ఎం వి సతీష్ , ఉపసర్పంచ్ కాకుమాని వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు నాదెళ్ల రమణయ్య, నాదెళ్ల మాధవ రావు ఉన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి వి రాము

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ అనుముల ఆదర్శ్ 34వ పుట్టిన రోజును పురస్కరించుకోని వియాని హోమ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి పిహెచ్‌పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణు గోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా డాక్టరు అనుమల ఆదర్శ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకోని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పి.హెచ్.పి జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, వియాని హెూమ్ నిర్వాహకురాలు సిస్టర్ రమ, అన్నపూర్ణ, మ్యాగీ, ఎరామ్మోహనరావు ఉన్నారు.

మీడియాను అడ్డుకున్న పోలీసులు

నెల్లూరు : బారాషాహిద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ కవరేజీ నిమిత్తం వెళ్తున్న మీడియా ప్రతినిధులను పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటూ , ఆంక్షలు విధిస్తూన్నారు. గడిచిన నాలుగు రోజుల నుంచి ఇదే తంతు సాగుతుంది. ఈ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు మంత్రి నారాయణ దృష్టికి, ఎస్పి జి.కృష్ణకాంత్ దృష్టికి, డిఎస్పి దృష్టికి తీసుకెళ్ళి పోలీసు సెట్‌లో చెప్పించినా ఫలితం శూన్యం. సిఐ స్థాయిలో ఉన్న ఓ అధికారి వ్యవరిస్తున్న తీరు పోలీసు వ్యవస్థ పలు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. మీడియా పాస్‌లు ఉన్న వారికి అడ్డుచెబుతున్నారు.

'మాలకొండ'లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండలో ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వివిధ రూపాల ద్వారా రూ942196 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కేవి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నసింహ చార్యులు స్వామి వారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఫోర్జరీ వ్యవహారంపై 'కాకాణి' స్పందించాలి : జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు :వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోర్జరీ వ్యవహారాలపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పందించాల్సిన అవసరముందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ డిమాండ్ చేశారు. శనివారం జనసేన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలో ఓ గిరిజన మహిళా సర్పంచి సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామాలకు రావాల్సిన కోట్లాది నిధులు దుర్వినియోగం చేశారంటూ ఆ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారని, ఈ వ్యవహారంపై స్పందించకుండా తమ పార్టీ అధినేతపై నోటికి వచ్చినట్లు మాట్లడటం తగదని హెచ్చ రించారు. ప్రజలకు కల్తీ మద్యం అమ్మిన విషయానికి సంబంధించి, కోర్టులో ఫైల్ మిస్సింగ్ అయిన వ్యవహారంలో గానీ, మొన్న అక్రమ మైనింగ్ లో అడ్డుపడిన ప్రజాప్రతినిధులపై ఎవరితో అయితే అడ్డునిలిచారో వాటన్నింటినీ ప్రజలు గుర్తించి సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్న విషయాన్ని గుర్తించి మాట్లాడాలని హితవు పలికారు. వైసిపి ప్రభుత్వ పాలనలో తొమ్మిది నెలల కిందట తప్పిపోయిన మహిళకు సంబంధించిన కేసును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది రోజుల్లో పోలీసులు ఛేదించారన్నారు. పవన్ కళ్యాణ్ గురించి అర్థరహితంగా మాట్లాడే విధానం సరికాదన్నారు. మరో మారు జనసేన అధినేత, డిప్యూటీ సిఎం గురించి మాట్లాడితే జనసైనికులు తగిన సమాధానం చెబుతారన్నారు. ఈసమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కష్టారెడ్డి ఏటూరి రవికుమార్, కాకు మురళి రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

సూపర్ సిక్స్ పథకాలు

విజయవంతంగా అమలు చేస్తాం..

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాపరిపాలనలో ఎనలేని అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో సూపర్ 6 పథకాలు విజయవంతంగా అమలు చేస్తాని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ నాలుగో రోజున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ 6 పథకాలు విజయవంతం కావాలని ఆశిస్తూ ఆయన ఆరు భారీ రొట్టెలను పట్టుకున్నారు. తొలుత బారా షాహిద్ దర్గాలో పూజలు చేసిన అనంతరం స్వర్ణాల చెరువులో సూపర్ 6 పథకాల పేర్లతో వినూత్నంగా ఏర్పాటు చేసిన ఆరు భారీ రొట్టెలను పట్టుకుని మనో సంకల్పం తో అందరికీ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రొట్టెల పండుగకు శుక్రవారం వర్చువల్ విధానంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బారాషాహిద్ దర్గా ప్రార్థనా మందిరం అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కున్న దార్శనికత, అనుభవంతో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివద్ధి పట్టాలెక్కిస్తారని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుతూ సూపర్ 6 పథకాలు విజయవంతమవ్వాలని కోరుకుంటూ ఆరు భారీ రొట్టెలను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పథకాలు విజయవంతమవ్వాలని ఆశిస్తూ రొట్టెలు పట్టుకున్నామని, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో ఖచ్చితంగా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రొట్టెల పండుగ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మాజీ మేయర్ భానుశ్రీ పాల్గొన్నారు.

నిలిచిన జాతీయ రహదారి పనులు

అవస్థలుపడుతున్న వాహనచోదకులు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు శింగరాయకొండ జాతీయ రహదారిపై వెళ్లాలంటే ప్రయాణికులు యాతన పడుతన్నారు. గత కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రోడ్డు బురద మయమైయింది. ద్విచక్ర వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. నిర్మాణ పనులు వేగంగా జరగక పోవడంతో గతంలో పెద్ద ఎత్తున దుమ్ము లేచి ఆ రోడ్డుపై తిరిగే వారికి అసౌకర్యంగా ఉంది. రోడ్డు నిర్మాణ పనులు కొద్దిరోజులుగా నిలిచిపోయాయని చర్చ జరుగుతోంది. నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న యంత్ర సామగ్రిని పామూరు రోడ్డులోని తానికొండ వారి కష్టాల వద్ద ఉన్న కాంట్రాక్టర్ కార్యాల యానికి తరలించారు. పెద్ద సంఖ్యలో వాహనాలు ఆ ప్రాంతంలో కనిపించడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయనే ప్రచారం సాగుతోంది. ఇందుకు గల కారణాలు స్పష్టంగా తెలియకపోయినప్పటికీ ఎవరికి తోచిన విధంగా వారు చెప్పుకుంటున్నారు.



జాతీయ రహదారి బురద మయమైన దృశ్యం

అక్రమ లే అవుట్లపై విచారణ చేపట్టాలి : కాకాణి


ప్రజాశక్తి-నెల్లూరు : అక్రమ లేఔట్లపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేస్తున్న గంభీర ఉపన్యాసాలు గబ్బు కొడుతున్నాయని, వాస్తవానికి పొదలకూరులో ఎవరి హయాంలో అక్రమ లేఔట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకు వచ్చాయో విచారణకు ఆదేశించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక డైకాస్‌రోడ్డు ప్రాంతంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014–19 మధ్య పొదలకూరులో సోమిరెడ్డి మంత్రిగా అక్రమ లే అవుట్లు వెలిశాయని అధికారులు ఇచ్చిన నివేదికలను పత్రికా ముఖంగా తమ ప్రభుత్వ హయాంలో బట్టబయలు చేశామన్నారు. పొదలకూరులో లే అవుట్ల యాజమాన్యాల వద్ద ఏ శాసన సభ్యుడైనా, సోమిరెడ్డిలాగా సొమ్ముల కోసం చెయ్యిచాచి అడిగారా విచారణ చేసి నిజాన్ని బహిర్గతం చేయాలన్నారు. సోమిరెడ్డి చెబుతున్న లేవుట్లన్నీ ఆయన హయాంలో వెలసినవేనన్నారు. తాను శాసన సభ్యునిగా, మంత్రిగా ఉన్న సమయంలో లే అవుట్ల విషయంలో ఎవరినీ ఇబ్బంది పెట్టిన పరిస్థితి లేదన్నారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు అవినీతి సంపాదన కోసం సర్వేపల్లి ప్రజలను పిండుతున్నారన్నారు. సోమిరెడ్డి నిన్న రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకురని, తాను అవినీతికి పాల్పడలేదని రాజ రాజేశ్వరి అమ్మ మీద ప్రమాణం చెయ్యడానికి సిద్ధమా అని అంటూ సవాల్ విసిరారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌సి, ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కందుకూరు : హైదరాబాద్ నోవాటేల్ హోటల్లో శనివారం జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సిఎం ఎరేవంత్ రెడ్డిని ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా కమ్మ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరైన కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కూడా సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాల గురించి రేవంత్ రెడ్డితో చర్చించినట్లు 'ఇంటూరి' తెలిపారు.



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్




సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య శిబిరం జరిగింది. నారాయణ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటైంది. ఈ వైద్య శిబిరంలో వై ద్యులు రోగులను పరీక్షించి మం దులు పంపిణీ చేశారు.. వైద్య శిబిరాన్ని మెడిక ల్ ఆఫీస ర్లు డాక్టర్ రాధిక, డాక్టర్ సింధులు ప ర్యవేక్షిం చారు. నారాయణ హాస్పిట ల్ సమాజ వైద్య విభాగం కుటుంభ దత్తత కార్యక్రమం కింద ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నారాయణ మెడికల్ కాలేజ్ డాక్టర్లు, సిబ్బంది, వ రిగొండ ప్రాధమి క ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అల్తాఫ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

చందు గుప్తాకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : భారత ప్రభుత్వం విదేశాలలో చదివి వచ్చిన వైద్య విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలలో పట్టణానికి చెందిన చక్కా చందు గుప్తా అద్భుత ప్రతిభ కనబరిచాడు. చందు గుప్తా సాధించిన విజ యానికి పలువురు అభినందనలు తెలిపారు. కంద ుకూరు రెడ్ క్రాస్ ఛైర్మన్ రామాంజనేయులు మాట్లా డుతూ దాదాపు వైద్య శాస్త్రం అభ్యసించే వారందరూ అనుసరించే మరో యాప్ వారు తమ ప్రచారంలో చందూ గుప్తా పేరు ఉపయోగిం చుకుంటున్నారంటే అతని ప్రతిభ అద్భుతం అన్నారు. అప్పటి ప్రభుత్వం విదేశీ విద్యకు ప్రోత్సాహం ఇస్తుందనే ఆశతో చందూ గుప్తా ను అతని తండ్రి ఫిలిప్పీన్స్ లోని దావోస్ వైద్య కళాశాలలో చేర్చారు. ప్రభుత్వం మారిన తర్వాత వచ్చిన ప్రభుత్వం విదేశీ విద్యకు ప్రోత్సాహం ఇవ్వలేక పోవడం వల్ల ఆర్థికం గా చాలా ఇబ్బందులు పడ్డాడు. చందూ గుప్తా తండ్రి ప్రముఖ సమాజ సేవకుడు చక్కా వెంకట కేశవ రావును అభినందిస్తూ చందూ గుప్తా వైద్య రంగంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించి మన ప్రాంతానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.




ప్రతిభకనబరిచిన చందు గుప్తా

జనసేన వైపు మేధావులు

పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు చదలవాడ రాజేష్

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్రంలో మేధావి వర్గాలన్నీ జనసేన పార్టీ వైపు చూస్తున్నాయని ఆ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు చదలవాడ రాజేష్ అన్నారు. శనివారం స్థానిక గోమతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో చదలవాడ రాజేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనం సష్టించిందని తెలిపారు. జననేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్ల ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని రుజువైందన్నారు. భవిష్యత్తు తరాలకు పవన్ కళ్యాణ్ ఒక రోల్ మోడల్ అని వ్యాఖ్యానించారు. పేద ప్రజల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నీ నిజాయితీకి కట్టుబడి ఉండే డిప్యూటీ సీఎం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో చేపట్టాలని పిలుపు నిచ్చారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కషి చేయాలని పార్టీ కార్యకర్తలు నాయకులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుడు, సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు గునుకుల కిషోర్, న్యాయవాదులు శరత్, శ్రీరామ్, గురు కుమారు, చిరంజీవి, మధు, సుభాషిని, ఆరతి , జమున రాణి, గోపాల్, ప్రసాద్, కిరణ్ కుమార్ ,రషీద్,జమీర్ ఉన్నారు.



నైతిక విలువలు అవసరం



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాలని కోవూరు నియోజకర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువనాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్ర నాయుడు, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, మైనారిటీ నేత ఎస్కె ఇంతియాజ్, మునగాల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

చవల రామకృష్ణకు అభినందన

ప్రజాశక్తి-కావలి : పసుపు సైనికుడు నందమూరి అభిమానికి కృష్ణుడు ఇచ్చిన అరుదైన గౌరవమని, కావలి డివిజన్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి పసుపు సైనికుడు చవల రామకృష్ణకు కావలి ఏరియా హాస్పిటల్ కమిటీ బోర్డు మెంబర్‌గా ప్రకటించడంపై నందమూరి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బాలకృష్ణ అభిమానులు రామకృష్ణని ఘనంగా సన్మానించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు జ్యోతి బాబురావు, నక్కా కృష్ణ యాదవ్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, అంబటి కిషోర్, కరిముల్లా, వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటేశ్వర్లు, ఇనగంటి అనిల్, బోసి రాజేష్, శ్రీనివాసులు, చంటి పాల్గొన్నారు.

సురేంద్రకు సత్కారం



ప్రజాశక్తి-కావలి : తెలుగుదేశం పార్టీ గెలుపులో మహాజన సైన్యం వ్యవస్థాపకుడు, టిడిపి యువ నాయకుడు "చేవూరు సురేంద్ర" పాత్ర మరువలేనిదని బిసి ఐక్యత భవన్ సెక్రెటరీ ఆవల శ్రీనివాసులు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "చేవూరు సురేంద్ర"ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిసి ఐక్యత భవన్ సెక్రెటరీ ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చేవూరు సురేంద్ర తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్నికల ప్రచార నిర్వహించి, అభ్యర్థులు గెలుపులో ముఖ్య భూమిక పోషించిన సురేంద్రని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. బిసినేత చిన్ని వరప్రసాద్ మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో త్యాగాలు చేసిన చేవూరు సురేంద్రకు సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహాజన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు చేవూరు సురేంద్ర మాట్లాడుతూ బిసి సంఘాలు తనపై చూపిస్తున్న ప్రేమను కాపాడు కుంటూ, ప్రజలకు సేవ చేస్తానన్నారు. బీద రవిచంద్ర, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, గూడూరు ఎంఎల్ఎ సునీల్ ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంజిఎస్ సభ్యులు మదన్ కుమార్, జగ్జీవన్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ మహిళలకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : గుడ్లూరు మండల కేంద్రంలో గుడ్లూరులో మతిస్థిమితం లేక రోడ్డుపై ఆకలితో అలమటిస్తూ తిరుగుతున్న 50యేళ్ల వయసున్న మహిళ గురించి తెలుసుకున్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డిప్యూటీ డైరక్టర్ కట్టిపల్లి శ్రావణ్‌కుమార్ శనివారం గుడ్లూరు నుండి తీసుకొచ్చి ఆదరణ కేంద్రంలో చేర్పించి హక్కున చేర్చుకున్నారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో ఇప్పటికే 30మందికి పైగా నిరాశ్రయులకు ఆశ్రయమిస్తున్నామని, ఆదరణ లేక తిరుగుతున్న మహిళను చేరదీసి ఆదరణ కల్పించడం బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఆమెను మామూలుగా చేసి కన్నతల్లిలా చూసుకుంటామని తెలిపారు.

'జెబి' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 5వ సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. బి.ఎ. డిగ్రీ కోర్సులోని, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్ట్‌లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. బి.ఎస్‌సి కోర్సులో ఫిజిక్స్, బొటనీ, జువాలజీలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. బిఎస్‌సి ఎంఎస్‌సిఎస్ గ్రూపులో షేక్.షబీనా 9.83 గ్రేడ్ పాయింట్స్ సాధించి కావలి టౌన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. బి.ఎస్‌సి సి.డి.జెడ్ గ్రూప్‌లో పి.నరేంద్ర, ఎస్.దివ్య విద్యార్థులు యూనివర్సిటీ ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విశ్వోదయ రెక్టార్ డి.వినయ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు , సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్.ఆర్. మాల్యాద్రి, అధ్యాపకులు అభినందించారు. 2024 – 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫస్ట్ ఇయర్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుతున్నవని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ హజరత్ సుల్తాన్ వలియా దర్గా గంధ మహోత్సవం సందర్భంగా నేటి తెల్లవారుజామున గంధ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గంధాన్ని కలిపి గంధ కలశాన్ని గుర్రంపై ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొని వచ్చారు. స్వామి వారి సమాధికి గంధం పూసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం దర్గా వద్దకు వచ్చిన భక్తులకు గంధం ప్రసాదాన్ని అందజేశారు. దర్గా గంధ మహోత్సవంలో వచ్చిన భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించి పూజలు నిర్వహించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఉదయగిరి : కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి ఉంచినట్లు ఎంపిడిఒ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో పంచాయతీ కార్యదర్శి కరీముల్లా చేపడుతున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కురుస్తున్న వర్షాలకు ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు పంచాయతీలలో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీళ్లు నిల్వకుండా లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున పాల్గొన్నారు.

వాకర్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడే వారికి జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ దివ్య, గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకల్పన వాకర్లు, లింగాల బెల్లాలు అందజేశారు. శనివారం స్థానిక బిట్ -1 పరిధిలోని పాఠశాలలో ఫ్లోరోసిస్‌పై వారు అవగాహన కల్పించడంతో పాటు డెంటల్ ఫ్లోరోసిస్ స్క్రీనింగ్ చేశారు. సమస్యలు ఎవరికి ఉన్న సంబంధిత ఆశ, ఎఎన్‌ఎంల ద్వారా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చి చికిత్స పొందాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కోవూరు : బుచ్చిరెడ్డిపాలెం మండలం రెడ్డిపాలెం గ్రామంలోని ఎంపిపి మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నోట్స్‌లు పెన్సిల్ పలకలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బి వెంకట రెడ్డి పాల్గొని మాట్లాడారు. పిల్లలు బాగా చదువుకోవాలని, ప్రతిరోజు బడికి రావాలని తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు ఎస్‌కె యస్దానిబాషా మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.బ్రహ్మకుమారి, ఉపాధ్యాయులు వేణుగోపాల్ సొసైటీ సభ్యులు పవన్, రహమతుల్లా పాల్గొన్నారు.

సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు గ్రామ సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఫొటోలను ఉప సర్పంచ్ ఏలూరి శివ రమణయ్య, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మస్తాన్ వలి, వెంకటసుబ్బయ్య, సిద్దయ్య, కొన్ని సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం'ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆనంను కలిసిన వారిలో ఆత్మకూరు మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షుడు దాసరి మధుసూదన రావు, నాయకులు దాసరి బాలకృష్ణ, దేవరాయపల్లి దశయ్య, మల్లెపల్లి రమణయ్య, మునగల వెంకటరమణ తదితరులున్నారు.



బారాషాహీద్ దర్గాలో పోలంరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరులోని బారాషాహీద్ దర్గాలో ప్రతిష్టాత్మకంగా జరిగే రొట్టెల పండగ కార్యక్రమంలో శనివారం పాల్గొని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రార్థనలు నిర్వహించారు. చెముకుల కృష్ణచైతన్య, నాటకరాణి వెంకట్, దారా విజయబాబు, షేక్ మసూద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు షోకాజ్ నోటీసులివ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

సర్వసభ సమావేశానికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ సమావేశాన్ని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు జరిగిన పనులు చేయాల్సిన పనులు విధివిధానాలను ప్రస్తుతం ప్రజలకు అందే పథకాలను వివరించి ప్రజా ప్రతినిధులు సమక్షంలో పంచాయతీల వారీగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందులో భాగంగా ఉపాధ్యాయుల కొరత 117 జిఒ రద్దుకు తీర్మానం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటైజేషన్‌లతో డాక్టర్ల కొరత సమావేశానికి హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని బండగానిపల్లి ఎంపిటిసి కాకు విజయ కోరారు. మెట్టప్రాంత రైతులకు ఈ



మాట్లాడుతున్న ఎంపిపి మూలే పద్మజావినయ్‌రెడ్డి

ప్రాంతంలో వాడే సీజనల్ పంటల విత్తనాలను పురుగు మందులు ఎరువులను వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచాలని మాజీ సర్పంచ్ ఆక్కులరెడ్డి మండల అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే శకునాలపల్లి, పుల్లయ్యపల్లి, గన్నేపల్లి, కొండాయపాలెం పంచాయతీల సర్పంచులు నూతన బోర్లను మంజూరు చేయాలని కోరారు. కార్యాలయంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చిత్రపటం లేదని టిడిపి నాయకులు వెంకటేష్ ఎంపిడిఒ ఎంపిపి దృష్టికి తీసుకువెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో మొదటగా ప్రారంభమవుతున్న ఈ సమావేశానికి ఫ్లెక్సీ ఏర్పాటు చేయలేకపోయామని జరిగే సమావేశంలో ఉండేటట్లు చూస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఎంపిడిఒ చర్యలు తీసుకోవాలని, సర్పంచులు అడిగిన నూతన బోర్లు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వైద్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. విద్య ఆరోగ్య సమస్యలు జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, ఎఒ సిహెచ్ రేణుక, ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకులంలో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

కొడవలూరులోని ఎపి రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. శనివారం కొడవలూరు పర్యటనకు విచ్చేసిన కలెక్టర్ స్థానిక గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న వసతి సౌకర్యాలను హెచ్ఎం దేవ సహాయంను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్, మరుగు దొడ్లు, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. 8వ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమైన కలెక్టర్, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. బోర్డుపై ఒక గణిత సమస్య రాసి పరిష్కరించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తున్నారా అని వైద్య అధికారులను



విద్యార్థులతో చదివిస్తున్న కలెక్టర్ ఆనంద్

అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల విజిటింగ్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్‌వెంట ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ, ఎంఇఒలు వసంతకుమారి, అంకయ్య, హెచ్ఎం దేవ సహాయం, తహశీల్దార్ శైలేంద్రకుమార్ తదితరులున్నారు.

రాయల చెరువు తూము పరిశీలన

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

దశాబ్ద కాలంగా రైతులకు ప్రజలకు పశుపక్షాదులకు జీవనాధారమైన రాయల నాటి చెరువులో రెండవ నెంబర్ తూములో మురుగునీటి కాలువగా మారడంతో పంట పొలాలు బీడ్లుగా



సమస్యను వివరిస్తున్న రైతుసంఘం నాయకులు

మారిన వైనంపై శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో వార్త రావడంతో స్పందించిన మున్సిపల్ ఎఇ వరలక్ష్మి శనివారం ఎపి రైతు సంఘం మండలం ఉపాధ్యక్షులు లక్కు కృష్ణ ప్రసాద్‌తో కలిసి స్ట్రోమ్ వాటర్ కెనాల్ అవుట్ ఫాల్ – 1 కెనాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి పూడికతీత పనులు చేస్తామని మున్సిపల్ ఎఇ వరలక్ష్మి హామీనిచ్చారు.

రాయితీ సరుకుల దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి-దగదర్తి : మండల కేంద్రమైన దగదర్తిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాయితీ సరుకుల దుకాణాన్ని తహశీల్దార్ జాన్ పీటర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యవసరాలు బియ్యం, కందిపప్పు రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోపికృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, విఆర్ఒ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

హక్కు పత్రాలపై అవగాహన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వెంకట్రావుపల్లి, పంటవీధి రైతు సేవాకేంద్రం పరిధిలోని రైతులకు శనివారం పంట సాగుదారులు హక్కుపత్రాల మంజూరుపై మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్‌బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిసిఆర్‌సి కార్డుల వల్ల కౌలు రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, పంట నమోదు, పంటల బీమా, ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపరిహారంతో పాటుగా ప్రభుత్వం ద్వారా పొందే ఇతర పథకాలు అందిపుచ్చుకోవచ్చని వివరించారు. కార్డులపై ఇతర సందేహాలు, పొందే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో వెంకట్రావుపల్లి విఆర్ఒ షేక్ రంతుల్లా, విఆర్ఒ లావణ్య, ఎంపిఇఒ ఇంద్రాణి, పంట వీధి ఆర్ఎస్‌కె ఎ.రేణుక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి డ్వామా పిడి తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని శనివారం జిల్లా ఇన్‌ఛార్జి డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులపై దృష్టి పెట్టకుండా కార్యాలయంలో ఎందుకు ఉంటున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మినిట్ బుక్స్ పలు ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఉపాధి కల్పించి, సన్న చిన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 6వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డ్వామా పిడి శ్రీనివాసులు

వేయనున్నామన్నారు. మెట్టప్రాంతాలైన మర్రిపాడు, ఆత్మకూరు మండలాల్లో పండ్ల తోటల పెంపకంపై ఎపిఒ, ఇసిలకు దిశానిర్దేశం చేశామన్నారు. సన్న చిన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకంపై గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన రైతులను గుర్తించి పండ్ల తోటలు పెంచేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఆయనవెంట ఎపిఒ ఇసి సిబ్బంది ఉన్నారు.

సత్యవోలులో డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని సత్యవోలు సచివాలయం పంచాయతీలో అవకతవకలు జరిగాయని టిడిపి నాయకులు గద్దె రామకృష్ణ మందపల్లి మాధవరావు డిపిఒకు ఫిర్యాదు చేయగా శనివారం కావలి డిఎల్‌పిఒ కె.కృష్ణమోహన్ విచారణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ పంచాయతీలో అభివృద్ధి పనులు నెలవారి జరిగే సమావేశాలు పంచాయతీ తీర్మానాలు మొదలు అంశాలపై పంచాయతీ బోర్డు మెంబర్లకు సంబంధం లేకుండా వారి సంతకాలను సర్పంచ్ పరుచూరు మాల్యాద్రి ఫ్రోజరీ చేశారని గద్దె రామకృష్ణ, మాధవరావు ఫిర్యాదు చేశారన్నారు. వాటిపై విచారణ నిర్వహించామని, విచారణలో భాగంగా వార్డు మెంబర్లను విచరించామన్నారు.



విచారణ చేపడుతున్న డిఎల్‌పిఒ కృష్ణమోహన్

అయితే తీర్మానాలకు సంబంధించిన సంతకాలు వారివా కాదని వార్డు సభ్యులను అడగగా ఆ సంతకాలు తమవేనని తెలిపారన్నారు. అయితే గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు విషయంలో అవకతవకలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వాటికి సంబంధించి విచారణ నిర్వహించి వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి, గరంపెంట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

పోస్ట్‌మ్యాన్‌కు సన్మానం

ప్రజాశక్తి -వరికుంటపాడు



మండలం లోని వేంపాడు బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న సుందర్ రావుకు వరికుంటపాడు తపాలా కార్యాలయంలో పోస్ట్ మాస్టర్ పి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలతో సిబ్బంది శనివారం ఘన సన్మానం చేశారు. సుందర్ రావు వేంపాడు నుండి బదిలీపై దుత్తలూరు వెళ్లారు. ఆయన 22యేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తూ విధులపై అంకితభావంతో పనిచేస్తూ ఆయన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో దుత్తలూరు గండిపాలెం పోస్ట్ మాస్టర్‌లు తిరుపాలయ్య, నజీర్‌భాషా, కనియంపాడు రిటైర్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సావిత్రమ్మ, వరికుంటపాడు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు, పోస్ట్‌మ్యాన్‌లు, పోస్టల్ ఏజెంట్లు తదితరులున్నారు.

ఎంఎల్ఎకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - కావలి

కావలి ఏరియా హాస్పిటల్ కమిటీ మెంబర్లు చవల రామకృష్ణ, ఆత్మకూరి నాగలక్ష్మి, పొబ్బా సాయి విఠల్ శనివారం కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అభివృద్ధి కమిటీలో చోటు కల్పించినందుకు ఎంఎల్ఎకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



వేమిరెడ్డికి ప్రసాదం అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల గ్రామంలోని వెలసిన హజరత్ సాహెబ్ బాదుల్లా పీర్ల మహోత్సవాల సందర్భంగా దర్గా ప్రసాదాన్ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నెల్లూరులోని ఆయన నివాసానికి వెళ్లి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్, సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, షేక్ మస్తాన్ వలి, ఖాదర్ బాషా, రసూల్‌లు ఎంపి వేమిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

డైలీ కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీలో పని చేస్తున్న డైలీ వేజ్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని, అలానే అడ్డదారిలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కార్మికులుగా తీసుకున్న 27మందిని తొలగించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లె వెంకయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో డైలీ వేజ్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల జీతాలు ఇవ్వ లేదని, వారిని ఆప్కాస్‌లో కూడా చేర్చలేదని, వారి వివరాలు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని, వారికి జీతాలు చెల్లించని పక్షంలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అలానే మున్సిపల్ కార్మికులు చనిపోయినా, రిటైర్డ్ అయినా వారి పిల్లలకు కానీ, వారి



మాట్లాడుతున్న ఎఐటియుసి నాయకులు

కుటుంబ సభ్యులకు కానీ ఉద్యోగ అవకాశాలు ఇవ్వాల్సి ఉన్నా, అలా కాకుండా కొత్తవారిని నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కార్మికులుగా 27మందిని తీసుకొని వారిలో 13 మందికి జీతాలు కూడా వేసినట్లు తెలుస్తుందన్నారు. ఇలాంటి చర్యలను మున్సిపల్ అధికారులు ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదని తెలిపారు. మున్సిపల్ అధికారులు కొత్తగా తీసుకున్న 27మంది కార్మికులపై సమగ్ర విచారణ జరిపివారిని తొలగించాలని, అలానే డైలీ వేజ్ కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, కావలి టౌన్ అధ్యక్షుడు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ఎఐటియుసి సహాయ కార్యదర్శి ఎండ్లూరి రవి, కార్మిక నాయకులు గుంజి అంకయ్య, బండారు రాజేష్, ఏసుపోగు, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు అడిగోపుల అంత్యక్రియలు

ప్రజాశక్తి-కోవూరు : ఐదు దశాబ్దాలకుపైగా సాహితీ రంగంలో రాణిస్తున్న ప్రముఖ కవి అడిగోపుల వెంకటరత్నం(79) అంత్యక్రియలు ఆదివారం కొడవలూరు మండలం కొత్త వంగళు గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని తన స్వగృహంలో కన్నుమూసిన ఆయన కొంత కాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో ఆయన బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య పద్మజ. పిల్లలు మాధవి, శ్రీకాంత్, శాంతి ఉన్నారు.

రొట్టెల పండుగ సందడి

ప్రజాశక్తి-నెల్లూరు

రొట్టెల పండుగ సందర్భంగా బరాషాహీద్ దర్గా ప్రాంతం యాత్రికులతో కిటకిటలాడింది. ఈ పండుగకు కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావారణంలో నిర్వహించుకొనే నేపథ్యంలో యాత్రికులు దేశవిదేశాల నుంచి అధిక సంఖ్యలో హాజరవుతున్నందున ఐదు రోజుల పాటు ఈ నెల 17వ తేది నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ముస్లీం మత పెద్దలు ప్రకటించారు. దర్గాకు విచ్చేసే యాత్రికుల వాహనాలు పార్కింగ్ చేసుకొనేందుకు అనువైన ప్రాంతాలను జిల్లా యంత్రాంగం నగరానికి నాలుగు వైపులా ఏర్పాటు చేసినప్పటికీ యాత్రికుల తాకిడి ఎక్కువగానే ఉంది. నిత్యం లక్షల సంఖ్యలో యాత్రికులు తమ మొక్కుబడులను చెల్లించుకొనేందుకు దర్గా వైపు అడుగులు వేస్తున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు సైతం రొట్టెల పండుగ నిర్వహణకు రూ.5కోట్లను ప్రకటించారు. కార్పొరేషన్‌లో కొందరు వ్యక్తులు జిల్లా ఉన్నతాధికారులు సంతకాలను ఫోర్జరీ చేసి కోట్లాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘటన జిల్లాలో సంచలనం కలిగించింది. పెద్ద మనుషుల ముసుగులో ఉంటూ కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌పిని కలిసిన కమిషనర్ వికాస్ మర్మత్ ఫిర్యాదు చేశారు. సుమారుగా నెల రోజులు పూర్తి కావస్తున్నా ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసును కనీసం ఎఫ్ఐఆర్ కూడా చేయకుండా మీనవేషాలు లెక్కిస్తూ వచ్చారు. ఈ వ్యవహారంపై ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు, పలు రాజకీయ పార్టీలు ఆందోళనలు చేపట్టడంతో ఎట్టకేలకు పోలీసులు ఈ అవినీతి అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదుపై స్పందించి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా పలువురు కార్పొరేటర్లు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి కుంగిపోవడంతో స్పందించిన ట్రాఫిక్ పోలీసులు అటువైపుగా వాహనాలు రాకుండా ట్రాఫిక్‌ను మళ్లించి పెనుప్రమాదం నుంచి ప్రజలను, ప్రయాణికులను కాపాడారు. సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ఓ గ్రామ పంచాయతీ మహిళా సర్పంచ్ తన సంతకాన్ని గత ప్రభుత్వ హాయాంలో కొందరు నాయకులు ఫోర్జరీ చేసి నిధులు దుర్వినియోగం చేశారని, విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతూ డిప్యూటీ సిఎం, పంచాయతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు లెటర్ రాయడంతో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన నియోజకవర్గ పరిధిలో పర్యటించి ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన లే అవుట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కొన్ని లే అవుట్లు ప్రభుత్వ నియమనిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేశారని గుర్తించి నోటీసులు అందజేశారు. ఈ చర్యలను తప్పుపడుతూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి లే అవుట్ల యజమానులు అధికార పార్టీ నాయకులకు ముడుపులు ఇవ్వకపోవడంతో ఈ చర్యలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. అంతేకాకుండా తను చేసిన ఆరోపణలు నిజం కాకపోతే దర్గామిట్ట ప్రాంతంలోని రాజరాజేశ్వరీ అమ్మవారి దేవాలయంలో ప్రమాణస్వీకారానికి రావాలంటూ బహిరంగ సవాల్ విసిరారు.

దీక్ష ఐంం

ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కలిగిరి



మండలంలోని కృష్ణారెడ్డి పాలెం సచివాలయంలో శనివారం ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా అన్ని రిజిస్టర్లు అప్డేట్ చేయాలని తెలియజేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలోని హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌ను పరీక్షించారు. ఆయనవెంట సిబ్బంది ఉన్నారు.